# వచ్చేది బీఆర్ఎస్సే.. కేసీఆరే సీఎం



సంగారెడ్డిలో మంత్రి హరీశ్‌రావుతో కల్లు గీత కార్మికులు, చిత్రంలో కల్లుగీత పారిశ్రామిక సంస్థ చైర్మన్ పల్లె రవిగౌడ్

- నీరాతో కిడ్నీలు సురక్షతం
- పదేండ్లకు ఆన్‌లైన్‌లో లైసెన్స్ రెన్యువల్
- షాదీఖానాల నిర్మాణాలకు నిధులు మంజూరు
- ముస్లింల శ్మశానాలకు స్థలాల కేటాయింపు
- నాలుగు జమాతే కార్యాలయాలకు స్థలాలు
- కాంగ్రెస్ హయాంలో మైనార్టీలకు మొండిచెయ్యి
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు

సంగారెడ్డి, నవంబర్ 23 : తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేసే ప్రభుత్వాలను అదిరిస్తారని, మూడో సారి సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం పక్కా అని మంత్రి హరీశ్‌రావు ధీమా వ్యక్తంచేశారు. కంది మండల కేంద్రంలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్, సంగారెడ్డి పట్టణంలోని కింగ్స్ ఫంక్షన్ హాల్‌లో గౌడ, మైనార్టీల ఆత్మీయ సమ్మేళనాలను గురువారం నిర్వహించారు. సమ్మేళనాలకు ముఖ్యఅతిథిగా మంత్రి హజరయ్యారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణలో గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అధికారంలోకిరానే హైదరాబాద్‌లో కల్లు దుకాణాలను తెరిపించి ప్రారంభించారని గుర్తు చేశారు. గ్రామాల్లో కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు దాడి చేసి, కేసులు నమోదు చేసి మాముళ్ల దండుకునే వ్యవస్థకు స్వస్తి పలికారన్నారు. రాష్ట్రంలో నీరా కేఫ్‌లను ఏర్పాటు చేస్తామని, ఇప్పటికే హైదరాబాద్‌లో రూ.25కోట్లతో నీరా కేఫ్‌లు తెరిపించామన్నారు. నీరాతో కిడ్నీలు సురక్షితంగా ఉంటాయని వైద్యలు చెప్పారని తెలిపారు. గీత కార్మికులు, కల్లు దుకాణాల లైసెన్స్‌లను పదేండ్లకు పొడిగించారన్నారు. ఆన్‌లైన్‌లో రెన్యువల్ చేసుకునే విధానాన్ని అమలు చేశారని తెలిపారు. కల్లుగీత కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.6 లక్షల పరిహారం ఇస్తున్నట్లు వివరించారు.

**షాదీఖానాల నిర్మాణాలకు నిధులు మంజూరు...**


రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం షాదీఖానాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం ఉన్నదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో హిందువులు, ముస్లింలు కలిసిమెలిసి శాంతియుతంగా జీవిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ముస్లిం శ్మశానవాటికలకు సదాశిపేటలో 5 ఎకరాలు, సంగారెడ్డిలో 6 ఎకరాల స్థలాలు కేటాయిచినట్లు తెలిపారు. నాలుగు జమాతే ఇస్లాం కార్యాలయాలకు జిల్లాకేంద్రంలో స్థలాలు కేటాయించి, భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ముస్లింల సంక్షేమానికి కార్పొరేషన్ రుణాలు, విద్యార్థులకు విద్యారుణాలు, ఆడపిల్లల పెండ్లికి షాదీముబారక్ పథకంలో ఆర్థికసాయం చేశామని గుర్తుచేశారు. సంగారెడ్డి జిల్లాకేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలలను ప్రారంభించామన్నారు. మైనార్టీ విద్యార్థులకు సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి, సదాశివపేట, కందిలో మైనార్టీ గురుకులాలకు పక్కా భవనాలను నిర్మిస్తామన్నారు. బీఆర్ఎస్ ముస్లింలకు అండగా ఉంటుందని, సంగారెడ్డిలో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని కోరారు.



గౌడ సంఘం సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**ఎన్నికల్లో అదరించాలి...**

**★ బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్**



పదవీ లేకున్నా ప్రజల మధ్యే ఉండడమే ప్రథమ కర్తవ్యమని, అందరికీ అందుబాటులో ఉంటానని ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని చింతా ప్రభాకర్ అభ్యర్థించారు. ఐదేండ్లు ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని, ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరిస్తానని తెలిపారు. ఆయా సమ్మేళనాల్లో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజుగౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎన్నికల కోఆర్డినేటర్ పట్నం మాణిక్యమ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ముస్తాఫా, మామిళ్ల రాజేందర్, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, కల్లుగీత పారిశ్రామిక సంస్థ చైర్మన్ పల్లె రవిగౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్, నాయకులు ప్రతాప్ లింగంగౌడ్, ముఖీమ్, ఆశన్నగౌడ్ రమేష్‌గౌడ్, మనోహర్‌గౌడ్, భీరయ్యాయాదవ్, మల్లాగౌడ్, ఎంఎ హకీం, మైనార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ ఆంజాద్, షకీల్, సలావుద్దీన్, ఎంఐఎం కౌన్సిలర్ ఆరీఫ్, షేక్ సాబెర్, సోహైల్ అలీ, షమీ, హఫీజ్ సాబ్, కరీంసాబ్, వాజిద్, షేక్ రసీద్, ముఖీద్, హజీమ్, అమీరొద్దీన్, వాజీద్ పాల్గొన్నారు.






మైనార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, హాజరైన మైనార్టీలు, నాయకులు



మంత్రి హరీశ్‌రావుకు మంగళ హారతి ఇస్తున్న మహిళ లు




ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు



గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

# కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

- సేవచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించాలి
- టూరిస్ట్‌గా వచ్చే జగ్గారెడ్డిని ఓడించాలి
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- సదాశివపేట పట్టణంలో రోడ్‌షో

సదాశివపేట, నవంబర్ 23 : ప్రజలు సేవ చేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌తో కలిసి మంత్రి హరీశ్‌రావు బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ నుంచి బసవేశ్వర చౌక్ మీదుగా గాంధీ చౌక్ వరకు రోడ్ షో నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో మంత్రి హరీశ్‌రావుకు స్వాగతం పలికారు. అనంతరం గాంధీచౌక్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గత సాధారణ ఎన్నికల్లో చింతాప్రభాకర్ ఓడిపోయినా ప్రజల్లోనే ఉన్నాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎమ్మెల్యే జగ్గారెడ్డి హైదరాబాద్‌కే పరిమితయ్యారని గుర్తుచేశారు. టూరిస్ట్ వ్యక్తిలా సంగారెడ్డికి అప్పుడప్పుడు వచ్చే జగ్గారెడ్డి కావాలా? నిత్యం ప్రజల మధ్యే ఉండే చింతా ప్రభాకర్ కావాలా? అని ప్రజలను ప్రశ్నించారు. సదాశివపేట అభివృద్ధికి జగ్గారెడ్డి చేసిందేమీలేదన్నారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పే జగ్గారెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 60 ఏండ్లలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ చేసి చూపించిందన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ యాదమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీఆర్ఎస్ నాయకుడు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.



సదాశివపేట : రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

